

ఆలేరు ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, పక్కన బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, వేదికపై మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ తదితరులు

# ఆలేరు సభ అదుర్స్

## సీఎం కేసీఆర్ మీటింగ్‌కు తరలివచ్చిన జనం

## బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద గ్రాండ్ సక్సెస్

జై బీఆర్ఎస్.. జయహో ఆలేరు అంటూ ఆలేరు నియోజకవర్గ ప్రజానీకం కదంతొక్కారు. నింగిని తాకే అభిమానం, నూతనోత్సాహంతో గులాబీ దండు కదిలింది. భారీగా తరలివచ్చిన జనంతో ఆలేరు ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. దాంతో బీఆర్ఎస్ కార్యకర్తల్లో రెట్టింపు ఉత్సాహం కనిపించింది. ముఖ్యమంత్రి కేసీఆర్ తనదైన శైలిలో కాంగ్రెస్‌పై విరుచుకుపడటం, ఆలేరుకు వరాలు కురిపించడంతో సభా ప్రాంగణమంతా జై తెలంగాణ, జై కేసీఆర్, జై సునీతమ్మ అంటూ నినాదాలు, కేరింతలతో మార్మోగింది.

– యాదగిరిగుట్ట, అక్టోబర్ 29




సభలో ప్రసంగిస్తూ నినదిస్తున్న సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి





సభకు తరలివస్తున్న మహిళలు



సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా వింటున్న యువత





సీఎం కేసీఆర్ ప్రసంగానికి స్పందిస్తూ జై కొడుతున్న జనం